ప్రజా ప్రభుత్వంలో

ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత

◆ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది

◆ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు



లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 17 ప్రభాతవార్త: ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం 6 గ్యారెంటీల అమలుతో పాటు పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంక ల్పంతో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందిస్తు న్నామని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం నాగర్‌కర్నూ ల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌తో కలిసి పెంట్లవెల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పెంట్లవెల్లి మండలానికి చెందిన మహేశ్వరం, పెంట్లవెల్లి, జట్రపోలు, గోపులాపురం, కోండూరు, యంగంపల్లి తండా గ్రామాలకు చెందిన 34 మంది లబ్ధిదారు లకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌తో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు లబ్ధి దారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తెలం గాణ ప్రభుత్వం ప్రజల సంక్షే మాన్ని అత్యంత ప్రాముఖ్యంగా పరిగణిస్తూ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలతో పాటు కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ పథ కాలతో పేదింటి ఆడబిడ్డలకు ఆర్థిక భరోసాను అందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి అన్నారు. ఈ పథకాలు పేద కుటుంబాలకు బాసటగా నిలుస్తుందని తెలిపారు. కళ్యాణలక్ష్మి పథకం కింద పేదింటి ఆడపిల్లల వివాహానికి ఆర్థిక సహాయం అందించి, వారి కుటుంబాలకు స్థిరమైన భరోసా కల్పించబడుతుంది. అదే విధంగా షాదీముబారక్ పథకం ద్వారా ముస్లిం మరియు క్రిస్టియన్ మైనారిటీలకు చెందిన పేద కుటుంబాలకు ప్రభుత్వం మరింత ఆర్థిక సహ యాన్ని అందిస్తుందన్నారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్రానికి అదనపు ఆదాయ వనరులు కల్పించడం తెలంగాణ సాంస్కృతిక విలువలను ప్రపంచానికిచాటడం, విద్యా రంగంలో మార్పులు తీసుకురావడం మరియు ఆర్థికంగా పేదలకు మరింత ప్రోత్సాహాన్ని అందించడం వంటి ముఖ్య లక్ష్యాలు సిద్ధిస్తు న్నాయి. ఈనెల 26వ తేదీ నుండి నాలుగు ప్రజా సంక్షేమకార్యక్రమాలు ప్రారంభం కాను న్నాయని మంత్రి ప్రకటించారు. ప్రతి పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందేటట్లు ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోంది. ప్రభుత్వం పేదల అభి వృద్ధిని తన ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోంది. గ్రామీణ ప్రాంతాల పేద ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు, విద్యా వకాశాలు, మరియు జీవనోపాధిని అందించడానికి ముఖ్యమైన చర్యలు తీసుకుం టోంది. ఈ కార్యక్రమాలు దేశంలోనే స్ఫూర్తి దాయకంగా నిలుస్తాయని మంత్రి తెలిపారు. తెలంగాణను పర్యాటకంగా, సామాజికంగా, సాంస్కృతికంగా మరియు ఆర్థి కంగా శక్తి వంతంగా అభివృద్ధి చేయడం మా ప్రభుత్వం ప్రథమ లక్ష్యం. పేదలకు మౌళిక వసతులు అందించడం, మహిళా సాధికారతను పెంపొం దించడం, మరియు విద్య, ఆరోగ్య రంగాల్లో ప్రగతిని సాధించడం వంటి ముఖ్యమైన అంశాలపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించింద న్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదా వత్ సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల బాగోగులను దృష్టిలో ఉంచుకుని, అవి అర్హులైన లబ్ధిదారులకు సమగ్రంగా చేరేలా జిల్లా యంత్రాంగంప్రత్యేక చర్యలు తీసుకుం టుందన్నారు. ప్రభుత్వ దిశగా పథకాలను స్వచ్ఛందంగా తప్పుడు ఎంపికలు లేకుండా పారదర్శకంగా అమలు చేయడం ప్రధాన లక్ష్యంగా జిల్లాలో లబ్ధిదారుల అభివృద్ధే లక్ష్యం తో ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్ర మంలో ఆర్డిఓ బన్సీలాల్, తహసిల్దార్ జయంతి, ఎంపీడీవో దేవేందర్, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

సౌకర్యాల ఏర్పాట్లలో నిర్లక్ష్యం వహించవద్దు : మంత్రి

జాతరలో ఏర్పాట్ల గురించి తెలుసుకుంటున్న మంత్రి

కొల్లాపూర్, జనవరి 17 ప్రభాతవార్త: మండల పరిధిలోని సింగోటం గ్రామంలో శ్రీ లక్ష్మినరసింహస్వామి తేరు ఉత్సవానికి ముఖ్య అతిథిగా మంత్రి జూపల్లి కృష్ణా రావు పాల్గొన్నారు. దేవాలయంలో ఏర్పాట్ల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. దర్శనం టికెట్ల జారీలో నిర్లక్ష్యంపై దేవస్థాన అధికారులపై మంత్రి జూపల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీ లక్ష్మి నరసింహస్వామి రథోత్సవ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్ పాల్గొ న్నారు. జాతర ఏర్పాట్లపై దేవాలయాధికారులను అడిగి తెలుసుకున్నారు. కేశఖండన, దర్శనం టికెట్ల జారీలో అధికారుల సంతకం లేకుండా టికెట్ల పంపిణీ పై దేవస్థాన అధికా రులపై మంత్రి జూపల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని వారికి సూచించారు.

ఆటో బోల్తా పడి ఒకరి మృతి

మక్తల్, జనవరి 17 ప్రభాతవార్త: మక్తల్ మండలంలోని ఉప్పర్‌పల్లి సమీపంలో ప్రయాణికులతో వెళుతున్న ఆటో బోల్తా పడి ఒకరి మృతి చెందగా, మరి కొంతమందికి తీవ్ర గాయాలైన ఘటన శుక్రవారం మధ్యా హ్నం జరిగింది. మక్తల్ పట్టణానికి చెందిన కచేరి శారద (40)తో పాటు మరి కొంతమంది లింగంపల్లిలో జరిగే ఓ శుభకార్యానికి హాజరయ్యేందుకు ఆటోలో వెళ్తుండగా ఉప్పర్‌పల్లి సమీపంలో ఆటో అదుపుతప్పి పక్కనే ఉన్న గోతిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో శారదకు తీవ్రగాయాలు కాగా చికిత్స కోసం మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించగా, అక్కడే చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందింది. మరో 10 మందికి తీవ్రగాయాలు కాగా వారికి మక్తల్ ప్రభుత్వాసుపత్రిలో చికిత్సను అందించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు మక్తల్ ఎస్సై వై. భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు.

ఆటో బోల్తా పడిన దృశ్యం

మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



- పరిహారం డబ్బులకు రూ.8లక్షలు డిమాండ్
- పేట కలెక్టరేట్‌లో అధికారుల తీరు
- ఎనిమిదేండ్లుగా కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ
- తిరితిరిగి ఓ రైతు ప్రాణం వదిలాడు..
- అయినా పట్టించుకోని అధికారులు
- న్యాయం చేయమని వేడుకుంటున్న రైతన్నలు

కలెక్టరేట్‌కు వెళ్లిన రైతులు

లంచం ఇవ్వాల్సిందే..

నారాయణపేట టౌన్, జనవరి 17 ప్రభాతవార్త: కాల్వ కోసం భూమిని ఇచ్చిన రైతులకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం డబ్బులు మంజూరు అయినా అవి బాధిత రైతుల చెంతకు చేరడంలేదు. నష్టపరి హారం ఇవ్వడానికి అధికారులు లంచం అడుగుతు న్నారని తమకు న్యాయం చేయాలంటూ రైతులు వేడుకుంటున్నారు.

ఆఖరికి పరి హారం డబ్బులకు తిరిగి తిరిగి ఓ రైతు ఏకంగా తన ప్రాణాలే విడిచాడని తోటి రైతులు తమ ఆవేదన వ్యక్తపరిచారు. వివరాల్లోకి వెళ్తే.. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం నర్వ మండలం లంకల గ్రామానికి చెందిన రైతులు అయ్యన్నోళ్ళ వెంకటేశ్వర్ రెడ్డి, చిన్న కిష్టప్ప, వీరన్నగౌడ్, నల్ల హనుమంతులకు సంబంధించిన ఒక్క ఎకరా 36 గుంటల భూమి సంగం బండ కాలువ భూసేకరణలో కోల్పోయారు. ఇందుకుగాను నష్టపరిహారం కింద సుమారు 28 లక్షల పైగా రావాల్సి ఉంది. నష్టపరిహారం డబ్బులకు సంబంధించి డాక్యుమెంట్ అంతా పూర్తి అయ్యి చెక్కు రెడీ అయిన దశలో కలెక్టరేట్ భూసేకరణ కార్యాల యంలో పనిచేస్తున్న రవీందర్‌రెడ్డి తనకు ఎనిమిది లక్షల రూపాయలు ఇస్తే కానీ నష్టపరిహారం చెక్కును ఇవ్వనని రైతులను తీవ్రంగా వేధిస్తున్నట్లు కలెక్టరేట్ వద్ద గోడును చెప్పుకున్నారు. ఇప్పటికే పలుమార్లు తిరిగితే మందు చిందుల పేరుతో డబ్బులు ఖర్చు చేయించాడని విసిగిపోయామని ఈ బాధతో ఓ రైతు తిరిగి తిరిగి మృతి చెందాడు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. 8 లక్షల రూపాయలు ఎక్కడి నుంచి తేవాలని విలేకరులతో వాపోయారు. కలెక్టరేట్లో ఇంత పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడితే ఎలాగని రైతులు తమ ఆవేదనవ్యక్తం చేశారు. ఈ విషయంపై కలెక్టరేట్ వద్దకు రాక భూసేకరణ కార్యాలయంలో సదరు అధి కారి అందుబాటులో లేడు. విషయాన్ని ఆర్డీవోదృష్టికి, కలెక్టరేట్ ఏవో దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకునిన్యాయం చేయాలని తమ నష్టపరి హారండబ్బులు వెంటనేఇప్పించాలనిడిమాండ్ చేశారు.

సమాధానాలు చెప్పి తప్పించుకున్న అధికారులు..

బాధిత రైతులు విసిగి విసిగి కలెక్టరేట్ భూసేకరణ కార్యాలయం వద్దకు సంబంధిత రైతులు శుక్రవారం వచ్చారు. సంబంధిత అధికారి కార్యాలయంలో లేడు. ఒకరేమో అనారోగ్యమని మరొకరేమో లీవ్ పెట్టారని సమాధానం ఇచ్చారు. భూ సేకరణ అధికారి ఫోన్ చేస్తే అందుబాటులో లేదని సమాధానం. ఈ విష యాన్ని ఆర్డీవో రామ్‌చంద్రరావు దృష్టికి తీసుకువెళ్లగా భూసేకరణ కార్యాలయం వెళ్లి కలవాలని సమాధానం ఇచ్చి ఫోన్ కట్ చేశారు. చివరకు రైతులు కలెక్టరేట్ ఏఓను కలువగా తన పరిధి కాదని తనకు సంబం ధం లేదని రైతులకు సమాధానం ఇచ్చారు. చేసేది లేక రైతులు వెళ్ళిపోయారు.

మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

● గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్

గద్వాల జనవరి 17 ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన అభి వృద్ధి పనులను వేగవంతం గా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గద్వాల, ఐజ, అలంపూర్, వడ్డేపల్లి మున్సిపాలిటీలకు మంజూరైన నిధులు, వాటి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సహకారంతో చేపడుతున్న అమృత్ 2.0పథకం కింద చేపట్టిన స్టోరేజ్ రిజర్వాయర్, నీటి సరఫరా పైప్ లైన్ పనులను పూర్తి చేయాలన్నారు. 15వ ఫైనాన్స్, సీఎం అష్యూరెన్స్ ఫండ్, జనరల్ ఫండ్ ఇతర మున్సిపల్ నిధులతో ఇప్పటికే చేపట్టిన పనులన్నింటినీ వేగవంతంగా పూర్తి చేయాల న్నారు. మున్సిపాలిటీ పరిధిలో అమృత్ పథకం కింద మంజూరైన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నిర్మాణపు పనులకు శంకుస్థాపన కొరకు సిద్ధం చేయాలన్నారు. గద్వాల్ ఆడిటోరియం పనులను పూర్తి చేయాలని, మున్సిపల్ పరిధిలో సీసీ రోడ్లు, డ్రైనేజ్, కమ్యూనిటీ హాల్ వంటి పనులను పూర్తి చేయాలన్నారు. జనరల్ ఫండ్స్ ద్వారా మున్సిపల్ సిబ్బంది వేతనాలు, ఎలక్ట్రిసిటీ చార్జీలను వారం రోజుల్లో చెల్లించాలన్నారు. సీఎం అస్సూరెన్స్ మిగులు నిధులతో సమ్మర్ వాటర్ ప్లాన్ క్రింద వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా పనులను చేపట్టాలన్నారు. స్వచ్ఛ భారత్ నిధులతో అవసరమైన చోట్ల పబ్లిక్ టాయిలెట్లు నిర్మించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పారదర్శకంగా రెండు రోజులలో పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మున్సిపల్ ఈ ఈ విజయ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, డిఇలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పకడ్బందీగా జరగాలి

● వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్ జనవరి17 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుంచి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుకు అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పకడ్బందీగా జరగాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. పథకాలకు అర్హుల గుర్తింపు విషయమై శుక్రవారం కొత్తకోట, మదనాపురం, ఆత్మకూరు, అమరచింత మండలాల తహశీల్దార్ కార్యాలయాల్లో అధికారులతో వేర్వేరు సమావేశాలు నిర్వహించారు. అనంతరం పథకాలకు అర్హుల గుర్తింపు సర్వే ప్రక్రియ ఎలా జరుగుతుందో పరిశీలించేందుకు కొత్తకోట మండల పరిధిలోని రాయిని పేట, ఆత్మకూరు మండల పరిధిలోని మూల మల్ల, అమరచింత మున్సిపాలిటీ లోని 9వ వార్డ్ లలో సందర్శించి పథకాలకు అర్హుల గుర్తింపు ప్రక్రియ ఏ విధంగా జరుగుతుందో అనే విషయాన్ని పరిశీలించారు. ఆత్మకూరు మూల మల్ల గ్రామంలోపంచాయతీ సెక్రెటరీ, ఫీల్డ్‌అసిస్టెంట్లు విధుల్లో అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం పై వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందే విధంగా సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రైతు భరోసా అమలు కోసం మండల పరిధిలో వ్యవసాయేతర, నాలా భూముల గుర్తింపు ప్రక్రియ పకడ్బందీగా, వేగవంతంగా చేయాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో వ్యవసాయతర భూములను గుర్తించే ప్రక్రియను చేపట్టిన వ్యవసాయ విస్తరణ అధికారులకు తహశీల్దార్, ఎంఏఓ ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ, పర్యవేక్షణ ఉంచాలన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తుల జాబితాను వెంటబెట్టుకుని పంచాయతీ కార్యదర్శులు అర్హుల గుర్తింపు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు.

-మిగతా4లో..

సేవలు మరింత వేగవంతం

- ఆధునిక టెక్నాలజీతో పారదర్శకంగా సేవలు
- నేరాల పర్యవేక్షణ, వేగవంతంగా స్పందన
- కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రారంభించిన డీజీపీ జితేందర్

మాట్లాడుతున్న డిజిపి జితేందర్,
చిత్రంలో డిఐజి, మహబూబ్‌నగర్, నారాయణపేట ఎస్పీలు

మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 17 ప్రభాతవార్త: ప్రజలతో నేరుగా సంబంధాలను మెరుగుపరచడం, నేరాల పరిశోధన, సత్వ రంగా పూర్తి చేయడం, ఆధునిక టెక్నాలజీ వినియోగంతో సేవల ను వేగవంతం చేసేందుకు కమాండ్ కంట్రోల్ రూమ్ ఎంతగానో ఉపయోగపడుతుందని డీజీపీ జితేందర్ తెలిపారు. మహ బూబ్‌నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నారాయణపేట మహబూబ్‌నగర్ ఎస్పీలతో కలిసి కమాండ్ కంట్రోల్ రూమును ప్రారంభించారు. అనంతరం డీజీపీ మహబూబ్‌నగర్, నారాయ ణపేట జిల్లాల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా డిజిపి మాట్లాడుతూ పోలీస్ శాఖను మరింత పారదర్శకంగా మార్చడం, ఆయన పోలీసు అధికారులకు ప్రోత్సాహం అందిస్తూ, కఠిన పరిస్థితుల్లోనూ పట్టుదలగా పని చేయాలని సూచించారు. ఈ పర్యటన పోలీసు యంత్రాంగానికి ఒక స్పష్టమైన దిశను అందించిందన్నారు. మహబూబ్‌నగర్ మరియు నారాయణపేట జిల్లాలు పోలీసు పరిపాలనలో మరింత ముందడుగు వేసేందుకు అనువుగా ఈసమీక్షా సమావేశం ఉపయోగపడిందన్నారు. సమీక్షా సమావేశంలో నేరాల నివారణ, శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజాసేవల పరంగాపోలీసుల విధులు మరింత మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. డీజీపీ మహబూబ్‌నగర్ పోలీసు ప్రధాన కార్యాలయంలో కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ ప్రారంభం చేశారు. ఈ కంట్రోల్ రూమ్ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించారు. ఇది జిల్లాలో నేరాల పర్యవేక్షణ, అత్యవసర సమయాల్లో వేగవంతమైన స్పందనకు ఉపయోగపడుతుంది. ఈ కంట్రోల్ రూమ్‌ద్వారా సీసీటీవీ ఫుటేజ్, కమ్యూనికేషన్ వ్యవస్థ లు, ఇతర సాంకేతిక పరికరాలు పర్యవేక్షించబడతాయని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయుటకు సహకరించిన వారిని డీజీపీ మెమోంటో తో సత్కరించారు. అనంతరం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. నారాయణపేట జిల్లా ఎస్పీయోగేష్ గౌతమ్ నారాయణపేట జిల్లా లో నేరాల స్థితిగతులు, పరిష్కారంగా చేపట్టిన చర్యలు, మరియు ప్రజలకు అందించిన సేవలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మహబూబ్‌నగర్ ఎస్పీ డి. జానకి మహబూబ్ నగర్ జిల్లాలో శాంతి భద్రతల నిర్వహణ, ప్రాధాన్యమైన కేసులు, నేరాల పరిశీలన అంశాలను ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ ప్రజెంటేషన్లలో జిల్లాలలో ఎదుర్కొంటున్న ప్రత్యేక సవాళ్లు, వాటి పరిష్కార మార్గాలు, పోలీసు బలగాల ప్రదర్శించిన ప్రతిభలను ప్రస్తావించారు. డీజీపీ ప్రతి సర్కిల్ ఇన్స్పెక్టర్ (సిఐ), డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్‌పోలీస్ (డీఎస్పీ)లతో ప్రత్యేకంగా చర్చిం చారు. అనంతరం మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు డీజీపీ ప్రశంసా పత్రాలను అందించారు. కార్యక్రమంలో మల్టీ జోన్2 ఐజి సత్య నారాయణ, ఐపిఎస్, జోగులాంబ జోన్7 డిఐజి, ఎల్.ఏస్.చౌహాన్, ఐపిఎస్, మహబూబ్‌నగర్ జిల్లా తరఫున అదనపు ఎస్పీ రాములు, ఏఆర్‌అదనపు ఎస్పీసురేష్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వ ర్లు, డిసిఆర్‌బి డీఎస్పీ రమణా రెడ్డి, వర్టికల్ డిఎస్పీ సుదర్శన్, డిటిసి డీఎస్పీ గిరిబాబు, సైబర్ క్రైమ్ డీఎస్పీ సుదర్శన్ రెడ్డి, సిఐలు ఇన్స్పెక్టర్స్, ఆర్ఐలు నారాయణపేటజిల్లా నుండి అడిషనల్ ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్, డిఎస్పీ ఎన్ లింగయ్య, సిఐలు శివ శంకర్, చంద్రశేఖర్, రాజేందర్ రెడ్డి, రామ్ లాల్, దస్రు నాయక్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన నిరుపేదలందరికి ప్రభుత్వ పథకాలు అందజేస్తాం

ఎన్మితండాలో అంగన్వాడి భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

ఖిల్లాఘణపురం జనవరి17 ప్రభాతవార్త: అర్హులైన నిరుపేదలం దరికీ ఆరు గ్యారెంటీ లతో పాటు అన్ని రకాల ప్రభుత్వ పథకాలు అందజేస్తామని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పలు గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజలు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రభుత్వ పథకాలు అందజేయడానికి అర్హులైన వారందరినీ గుర్తించే కార్యక్రమం పూర్తవుతున్నదని ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామ సభలు నిర్వహిస్తారని ఈ గ్రామ సభలలో లబ్ధిదారుల జాబితాలు ప్రవేశపెడతారని చెప్పారు. అన్ని గ్రామాలలో రైతుబంధు, ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు వ్యవసాయ నిరుపేద కూలీలను గుర్తించి ఈనెల 26న పై నాలుగు పథకాలను ప్రభుత్వం ప్రారంభిస్తుందని చెప్పారు. నిరుపేద వ్యవసాయ రైతుకూలీలకు సంవత్సరమునకు 12వేల రూపాయలు అందజేస్తారని చెప్పారు. రాష్ట్రంలో అన్ని గ్రామాలలోని రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ అందజేశామని రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలు అమలు జరగాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. అంతకుముందు సోలిపూర్ గ్రామంలో స్కూలు కాంపౌండ్ వాల్ నిర్మాణం మల్కాపూర్ గ్రామంలో కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా చెరువులోకి సాగునీరును పూలు జల్లి పూజించారు. ముందరి తండా మల్కిమియన్ పల్లి గ్రామంలో కొత్త గ్రామపంచాయతీలకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, టిరవీందర్‌రెడ్డి, క్యామ వెంకటయ్య, వెంకటేశ్వరరావు, సాయిచరణ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, సతీష్ ఆగారం ప్రకాష్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవాలయం స్థలం పల్లె పార్కును కాపాడండి ఎమ్మెల్యేకు వినతి: మల్కిమియన్ పల్లి గ్రామంలో శుక్రవారం గ్రామపంచాయతీ భవనం శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డికి దేవాల యం స్థలంతో పాటు పల్లెపార్కును కాపాడాలని వినతి పత్రం అందజేశారు. నాలుగు సంవత్సరాల క్రితం ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో లక్షలు ఖర్చు చేసి నిర్మించిన పల్లె ప్రకృతి వనం పార్కు లో చెట్లను నరికివేసి జిపి భవనం శంకుస్థాపన కోసం ఏర్పాట్లు చేశారని పార్కు పక్కనే 10 అడుగుల

-మిగతా4లో..

క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలి

● మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

నవాబుపేట, జనవరి17 ప్రభాతవార్త: ప్రభుత్వ మార్గదర్శకాలు అనుగుణంగా నిర్దేశించిన గడువులోగా లబ్ధిదారులు ఎంపిక పూర్తి చేయాలనిరెవెన్యూ తహసిల్దార్, జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అన్నారు. శుక్రవారం నవాబుపేట మండలంలోని పోమాల్ గ్రామంలో మండల అధికారులతో పాటు క్షేత్రస్థాయి పరిశీలన టీంలతోసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా రేషన్ కార్డుల సర్వే తీరును పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. సర్వే ప్రక్రియలో అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రభుత్వ నిబం ధనలను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారు దారిద్ర రేఖకు దిగువన ఉన్న నిరుపేదలను గుర్తించాలని, భూములు ఆదాయం వంటి వివరాలుతప్పులు లేకుండా ఫారంలో నమోదు చేయాలని ఆదేశించారు. రైతు భరోసాకింద వ్యవసాయ యోగ్యమైన భూము లకు పంట పెట్టుబడి సాయం కింద భూభారతి (ధరణి) పోర్టర్‌లో నమోదైన వ్యవసాయయోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని అన్నారు. గ్రామపంచాయతీ మున్సి పాలిటీ రెవెన్యూ రికార్డులో క్రోడీకరించిన వాటితో పాటు గ్రామాలమ్యాప్‌లను పరిశీలించాలన్నారు. యోగ్యం కాని భూముల జాబితాను ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత జాగ్రత్తగా పర్యవేక్షణ జరపాలన్నారు. ఈ కార్యక్ర మంలో మండల తహసీల్దార్, శ్రీనివాసులు మండల ప్రత్యేక పోమల్ గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేందర్ రెడ్డి, అగ్రికల్చర్ ఏఈఓ అధికారులు, సంబంధిత అధికారులు, ఎన్ఆర్ఈజీఎస్ టిఏ నరసింహాచారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించాలి

● మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 17 ప్రభాతవార్త: ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో తెలంగాణ మెడికల్ ఉద్యోగుల సంఘం, కాంటాక్ట్ వర్కర్స్ సంఘం వారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆసుపత్రిలో పనిచేయడం డ్యూటీగా కాకుండా బాధ్యతగా భావించాలని, ఆ

డయాలసిస్ ఏర్పాటుకై ఆసుపత్రిలో స్థల పరిశీలన

స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా టెక్నికల్ సిబ్బంది

ఆత్మకూరు జనవరి 17 ప్రభాతవార్త : మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు కోసం శుక్రవారం రోజువనపర్తి జిల్లా టెక్నికల్ బృందం పర్యటించి ఆసుపత్రి ఆవరణ లో స్థలాన్ని పరిశీలించారు. ఆత్మకూర్ పట్టణంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలంటూ గత నెలలో మఖ్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు విజ్ఞప్తి చేయడంతో స్పందించిన అధికారులు శుక్రవారం రోజు ఆత్మకూరులోని ప్రభుత్వ ఆసుపత్రిని వనపర్తి జిల్లా టెక్నికల్ సిబ్బంది సిగ్నతుల్లా సుధీర్ తదితరులతో కలిసి డయాలసిస్ సెంటర్ ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించారు. అంతేకాకుండా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో డయాలసిస్ సెంటర్ కోసం కావాల్సిన సౌకర్యాలు వగైరా వంటివి యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఆదేశించినట్లుగా వారు తెలిపారు. ప్రభుత్వ టెక్నికల్ సిబ్బందితో పాటుగా ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ హరి నారాయణ వైద్యులు నిస్సార్ మఖ్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసి రాజు యాదవ్,ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ ,మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా, కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు కుర్నిరవికాంత్, నల్లగొండ శ్రీనివాసులు, వెంకటన్న తదితరులతో పాటుగా పలువురు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ఆత్మకూరు జనవరి 17 ప్రభాతవార్త: మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ఎంపీపీ కార్యాలయ ఆవరణలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నూతన సంవత్సర క్యాలెండరును ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ వ్యవసాయ కూలీలకు తగిన భద్రత కల్పించేందుకుగాను తమ శాఖ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు కొనసాగిస్తుందని ఆయన తెలిపారు. తమ పోరాటాల మూలంగానే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలను గుర్తించి ఏడాదికి 12,000 చొప్పున చెల్లించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం తమ పోరాట ఫలితమేనని ఆయన కొనియాడారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రీ రవికుమార్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు తిరుపతయ్య ,టిఆర్ఎస్ నాయకులు అంజనేయులు ,శేఖర్ తదితరులతో పాటుగా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

మార్కెట్ స్థల ఆక్రమణదారులపై చర్యలు తప్పవు

◆ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జి.రాధా లక్ష్మారెడ్డి

నూతన పాలకవర్గాన్ని సన్మానించిన దృశ్యం

మక్తల్, జనవరి 17 ప్రభాతవార్త: మక్తల్ మార్కెట్ యార్డ్ స్థలాన్ని ఆక్రమించి దుకాణాలు, కిరాణా డబ్బాలు ఏర్పాటు చేసుకున్న ఆక్రమణదారులపై త్వరలోనే చర్యలు తప్పవని, నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్‌ను అభివృద్ధి పథంలోకి తీసుకువస్తామని మక్తల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జి. రాధా లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మార్కెట్ యార్డ్ సమావేశ మందిరంలో గురువారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ గతంలో మార్కెట్ యార్డ్ కార్యకలాపాల్లో అవినీతి జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే మార్కెట్ యార్డ్ స్థలం ఆక్రమణకు గురికాకుండా చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపడతామని అన్నారు. రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం నూతన పాలకవర్గాన్ని మార్కెట్ కార్యాలయం సిబ్బంది, యార్డులోని గుత్తేదారులు, హమాలీ కార్మికులు పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. సమావేశంలో మార్కెట్ కార్యదర్శి చంద్రశేఖర్, డైరెక్టర్లు విష్ణువర్ధన్ రెడ్డి, రంజిత్ రెడ్డి, శాలం, ఫయాజ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ప్రభుత్వానికి వారధి వార్త దినపత్రిక

◆ ప్రజలకు ఉపయోగపడే విధంగా వార్త ప్రచురణలు ఉండాలి : ధన్వాడ ఎస్సై రమేష్

వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్సై రమేష్

ధన్వాడ, జనవరి 17 ప్రభాతవార్త: ధన్వాడ పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం వార్త క్యాలెండర్‌ను ఎస్సై రమేష్ ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణలో ధన్వాడ ఎస్సై రమేష్ మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే విధంగా వార్త ప్రచురణలు ఉండాలని సూచించారు.వార్త క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు జట్రం లక్ష్మయ్య గౌడ్, నీరటి రామచంద్రయ్య ముదిరాజ్, పారిశ్రామిక సహకారం సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నీరటి నర్సింలు నాయుడు ముదిరాజ్, బిఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు శాంతికుమార్ కాంగ్రెస్ నాయకులు చీరాల సుధాకర్‌రెడ్డి, కోఆప్షన్ మాజీ సభ్యులు రెహమాన్ ఖాన్, రాఘవేంద్ర నాయుడు ముదిరాజ్, నారాయణపేట జిల్లా (ఎంఈపిఎ) అధ్యక్షులు బిజెపి నాయకులు లంకల గోవర్ధన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కెంచనరేందర్, మత్స్యసహకార సంఘం ధన్వాడ ఉపాధ్యక్షులు సంద చిన్న నరసిం హులు, రాజేష్‌గౌడ్, హిందువాహిని నాయకులు సిరిగిరి నాగరాజు, బి ఆర్ఎస్ యువ నాయకులు వీరేష్ గౌడ్, ధన్వాడ వార్త విలేఖరి డి.బాలరాజ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలి

వెల్టూర్‌లో కోళ్ల షెడ్డు వద్ద సర్వేను పరిశీలిస్తున్న మండల వ్యవసాయ అధికారి రమేష్

ఉప్పునుంతల, జనవరి 17 ప్రభాత వార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాల అమలు కోసం అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడానికి క్లస్టర్ అధికారులు గ్రామస్థాయి అధికారులు సర్వే నిర్వహించారు. శుక్రవారం మండలంలోని పెనిమిళ్ళ గ్రామంలో రైతు భరోసా అర్హులైన వారికి రేషన్ కార్డులు అందించడానికి ప్రభుత్వం నియ మించిన సూచనల మేరకు గ్రామాలలో క్షేత్రస్థాయిలో అర్హులైన వారిని గుర్తించడానికి సర్వే నిర్వహి స్తున్నట్లు తహసీల్దార్ ప్రమీల తెలిపారు. ఈ సర్వేలో మండల ప్రత్యేక అధికారి చందులాల్,ఉప తహసీల్దార్ కేశవ్, మండల వ్యవసాయ అధికారి రమేష్, ఆర్ఐ సుజాత, సర్వేయర్ షఫీఉల్లా, రెవెన్యూసీనియర్ అసిస్టెంట్ బాల్‌రాం నాయక్, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికా రులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

రాయిచేడులో: ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాలను సర్వేను శుక్రవారం మండలంలోని రాయిచేడ్ గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను సూపర్‌వైజర్, మండల వ్యవసాయ అధికారి రమేష్ పరిశీలించారు. గ్రామాలలో ఇంటింటికి వెళ్లి రైతు భరోసా, రేషన్ కార్డులకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే రైతు భరోసా పథకంలో భాగంగా సేద్యంకు పనికి వచ్చే భూములను మాత్రమే పరిగణలోకి తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. నాలా కన్వర్షన్, గుట్టలు, సేద్యమునకు వీలుకాని భూములను తీసుకోవడం లేదని వివరించారు. అలాగే ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు ఎవరైతే రేషన్ కార్డుల కోసం టిక్ పెట్టుకున్నారు వారి లిస్టు ఫైనల్ అవుతుందని సర్వే సూపర్‌వైజర్, మండల వ్యవసాయ అధికారి రమేష్ వివరించారు.

నేడు హజ్ శిక్షణా శిబిరం

జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేఖ్ ఫరీద్ అహ్మద్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 17 ప్రభాతవార్త: నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో శనివారం రూబీ గార్డెన్‌లో హజ్ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేఖ్ ఫరీద్ అహ్మద్ శుక్రవారం ఒక ప్రకటనలలో తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలోనీ హజ్ యాత్రికులు ఈ శిక్షణా శిబిరాన్ని వినియోగించుకోవాలని సూచించారు. నిష్ణాతులైన ఇస్లామిక్ ఆధ్యాత్మిక గురువులు కౌరంపేట మదర్సా బాధ్యులు,జమా మస్జిద్‌ఖతీబ్ తస్లీంఅన్సారీ హజ్ యాత్రలో అవలంబించాల్సిన పద్ధతులను వివరిస్తారని ఆయన తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎంపికైన హజ్ యాత్రికులు అచ్చంపేట,కల్వకుర్తి, కొల్లాపూర్,నాగర్‌కర్నూల్‌కు చెందినవారు ఉదయం10 గంటలకు శ్రీపురంరోడ్డున గల రూబీ గార్డెన్‌లో నిర్వహించే శిబిరానికి సకాలంలో హాజరు కావాలని కోరారు.

సంక్షేమ ఫలాలు సరైన లబ్ధిదారులకు అందాలి

◆ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

కొత్తకోటలో సంక్షేమ ఫలాలపై తనిఖీలు నిర్వహిస్తున్న కలెక్టర్

కొత్తకోట జనవరి17 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుంచి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాల అమలుకు అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పకడ్బందీగా జరిపి సరైన లబ్ధిదారులకు అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. పథకాలకు అర్హుల గుర్తింపు విషయమై శుక్రవారం కొత్తకోట,మదనాపురం, మండలాల తహశీల్దార్ కార్యాలయాల్లో అధికారులతోవేర్వేరు సమావేశాలు నిర్వహించారు. అనంతరం పథకాలకు అర్హుల గుర్తింపు సర్వే ప్రక్రియ ఎలా జరుగుతుందో పరిశీలించేందుకు కొత్తకోట మండల పరిధిలోని రాయిని పేట గ్రామంలో సందర్శించి పథకాలకు అర్హుల గుర్తింపు ప్రక్రియ ఏవిధంగా జరుగుతుందో అనే విషయాన్ని పరిశీలించారు.గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ,ఫీల్డ్ అసిస్టెంట్లు విధుల్లో అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.విధుల పట్ల నిర్లక్ష్యం పై వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వంపేదలకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందే విధంగా సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రైతు భరోసా అమలు కోసం మండల పరిధిలో వ్యవసాయేతర, నాలా భూముల గుర్తింపు ప్రక్రియ పకడ్బందీగా, వేగవంతంగా చేయాలని ఆదేశించారు.క్షేత్ర స్థాయిలో వ్యవసాయతర భూములను గుర్తించే ప్రక్రియను చేపట్టిన వ్యవసాయ విస్తరణ అధికారులకు తహశీల్దార్, ఎంఏఓ ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ, పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఆలస్యం చేయకుండావ్యవసాయేతర భూములు, లేఅవుట్లు చేసినవి, భూసేకరణ చేసినవి తదితర భూములను గుర్తించలన్నారు. కొత్తరేషన్ కార్డుల కోసం ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తుల జాబితాను వెంటబెట్టుకుని పంచాయతీ కార్యదర్శులు అర్హులగుర్తింపు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించి మండలంలో ఉన్న జాబ్ కార్డుల ఆధారంగా కుటుంబ ఆర్థిక స్థితిగతులు, వారి పేరు పై ఏమైనా భూమి ఉన్నదా అనే వివరాలు పకడ్బందీగా పరిశీలించాలని సూచించారు.ఉపాధి హామీ కూలీల జాబితా ఆధారంగా వారి ఆధార్ వివరాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలు సరిగా ఉన్నాయా లేవా చెక్ చేయాలన్నారు. అదేవిధంగా, ఇందిరమ్మ ఇండ్లకోసం చేసినసర్వే ఆధారంగా తయారు చేసిన జాబితాపై సూపర్ చెక్ చేయాలని ఆదేశించారు. ఆయాగ్రామాల్లో నిజంగాఅద్దెకు ఉంటున్న వారి జాబితాను గుర్తించాలని సూచించారు. ఇల్లు లేని నిరుపేదలకే లబ్ధి చేకూర్చడమే ఈపథకం లక్ష్యమని సర్వే ఆధారంగా నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ చెన్నమ్మ, ఎంపీఓ సుదర్శన్,డిప్యూటీ తహశీల్దార్ శివ కుమార్, వ్యవసాయమండల అధికారి జాస్మిన్, మున్సిపల్ కమిషనర్ ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ క్షేత్రస్థాయిలో జరగాలి : జిల్లా కలెక్టర్

ఆత్మకూర్ తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్

ఆత్మకూరు జనవరి 17 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుండి అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో పాటుగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సంబంధించి లబ్ధిదారుల ఎంపికను క్షేత్రస్థాయిలో అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ఎంపిక చేయాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం రోజు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుతెనులపై ఆత్మకూరు మండలంలోని తాహశీల్దార్ కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను అధికారులు ఎప్పటికప్పుడు గ్రామస్థాయిలో పర్యవేక్షించి ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగాఎంపిక ప్రక్రియ కొనసాగాలని అలాకాని పక్షంలో చట్ట పరమైన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం వెనుకాడ బోధని ఆయన హెచ్చరించారు. ఈనెల 26న రైతు భరోసానితులను ప్రభుత్వం రైతులకు ఆయా అకౌంట్లో జమ చేయనున్న నేపథ్యంలో అంతకు ముందుగానే ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూములను,నాన్ అగ్రికల్చర్ భూములను తక్షణమే గుర్తించి ప్రభుత్వానికి నివేదికలు అందజేయాలని అధికారులనుఆయన ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పర్యవేక్షించేందుకుగాను జిల్లా కలెక్టర్ మండలంలోని మూలమల్ల గ్రామాన్ని శుక్రవారం రోజు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. కలెక్టర్ తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో సంబంధిత అధికారులు అందుబాటులో లేకపోవడం మూలంగా కలెక్టర్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. విధులకు హాజరు అయిన వారిని ఉపేక్షించబోనని కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోనని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం అమలు చేయనున్న పథకాలను ప్రజలకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి నూటికి నూరుపాళ్ళు పేదలకు పథకాలు అందించేందుకు అధికారులు తమ వంతు పాత్ర పోషించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సుబ్బారెడ్డి ఆత్మకూర్ తాహశీల్దార్ చాంద్ పాషా ఏపీఓ శ్రీరామ్ రెడ్డి ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్ తదితరులతో పాటుగా ప్రభుత్వ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాల సర్వేను అధికారులు జాగ్రత్తగా నిర్వహించాలి

◆ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

అమరచింతలో 9వ వార్డులో సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్

అమరచింతలో అధికారులతో కలిసి పర్యటిస్తున్న కలెక్టర్

అమరచింత జనవరి17 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుంచి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు పథకాల అమలుకు అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పకడ్బందీగా జరగాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. పథకాలకు అర్హుల గుర్తింపు విషయమై శుక్రవారం అమరచింతమండల తహశీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం పథకాలకు అర్హుల గుర్తింపు సర్వే ప్రక్రియ ఎలా జరుగుతుందో పరిశీలించేందుకు మున్సిపాలిటీలోని 9వ వార్డ్ సందర్శించి పథకాలకు అర్హులు గుర్తింపు ప్రక్రియ ఏవిధంగా జరుగుతుందో అనే విషయాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూప్రభుత్వం పేదలకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందే విధంగా సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రైతు భరోసా అమలు కోసంమండల పరిధిలో వ్యవసాయేతర,నాలా భూములగుర్తింపు ప్రక్రియ పకడ్బందీగా, వేగవంతంగా చేయాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో వ్యవసాయతర భూములను గుర్తించే ప్రక్రియను చేపట్టిన వ్యవసాయ విస్తరణ అధికారులకుతహసీల్దార్, ఎంఏఓ ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ, పర్యవేక్షణ ఉంచాలన్నారు.ఆలస్యం చేయకుండా వ్యవసాయేతర భూములు,లేఅవుట్లు చేసినవి, భూసే కరణ చేసినవి తదితర భూములను గుర్తించల న్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజా పాలన లో వచ్చిన దరఖాస్తుల జాబితాను వెంటబెట్టుకుని పంచాయతీ కార్యదర్శులు అర్హుల గుర్తింపు ప్రక్రియనువేగంగా పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించి మండలంలో ఉన్న జాబ్ కార్డుల ఆధారంగా కుటుంబ ఆర్థిక స్థితిగతులు,వారి పేరుపై ఏమైనా భూమి ఉన్నదా అనే వివరాలు పకడ్బందీగా పరిశీలించా లని సూచించారు.ఉపాధి హామీ కూలీలజాబితా ఆధారంగా వారిఆధార్ వివరాలు,బ్యాంక్ అకౌంట్ వివరాలు సరిగా ఉన్నాయాలేవా చెక్ చేయాలన్నారు. అదేవిధంగా, ఇందిరమ్మ ఇండ్ల కోసం చేసిన సర్వేఆధారంగా తయారుచేసిన జాబితాపై సూపర్ చెక్ చేయాలనిఆదేశించారు.ఆయాగ్రామాల్లో నిజంగాఅద్దెకు ఉంటున్న వారి జాబితాను గుర్తించాలని సూచించారు. ఇల్లు లేని నిరుపేదలకేలబ్ధి చేకూర్చడమే ఈపథకం లక్ష్యమని సర్వే ఆధారంగా నిజమైన లబ్ధిదారు లను గుర్తించాలని చెప్పారు.సమా వేశంలో ప్రత్యేక అధికారిసురేష్, తహశీల్దార్‌రవికుమార్, ఎంపీడీఓశ్రీనివాసులు,మున్సిపల్ కమిషనర్, వ్యవసాయ అధికారులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పథకాల అమలుకు పకడ్బందీగా సర్వే నిర్వహించాలి

◆ ఎంపీడీఓ మోహన్ లాల్

దాసర్లపల్లిలో సర్వే సరళిని పరిశీలిస్తున్న ఎంపిడిఓ మోహన్ లాల్

ఉప్పునుంతల, జనవరి17 ప్రభాతవార్త: పథకాల అమలుకు పకడ్బందీగా నిర్వహించాలని క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న సర్వే సరళిని శుక్రవారం మండలంలోని ఉప్పరిపల్లి, మామిళ్ళపల్లి, దాసర్లపల్లి గ్రామాల్లో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహారభద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక నాలుగు ప్రతిష్టాత్మక పథకాల అమలు కు నిర్వ హిస్తున్న సర్వే ముమ్మరంగా సాగుతుందని ఎంపీడీఓ మోహన్ లాల్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాలు అమలు కోసం నిర్వహిస్తున్న సర్వే మండలంలోఅన్ని గ్రామాల్లో కొనసా గుతుందని, ఇందులో భాగంగా మండలంలోని ఉప్పరిపల్లి, మామిళ్ళపల్లి, దాసర్లపల్లి పర్యవేక్షణ చేసినట్లు ఎంపీడీఓ తెలిపారు. సర్వే నిర్వాహణకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాలను ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని ఎంపీడీఓ అన్నారు.రైతు భరోసా సర్వేతీరును పరిశీలించిన ఎంపీడీఓ సిబ్బందిని అభినందించారు. రైతు భరోసాకు సాగులో ఉన్న భూముల వివరాలు నమోదుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా పాల్గొంటున్నారని ఈ సందర్భంగా తెలిపారు. వ్యవసాయానికి అనువుగా లేని భూములు అనగానాళాలు, కన్వెన్షన్ అయిన భూములు, మైనింగ్, ప్రభుత్వ పని కోసం తీసుకున్న తదితర భూములు తదితర వివరాలను పొరపాటుకుతావు లేకుండా సర్వే నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మోహన్ లాల్ వివరించారు.

పారదర్శకంగా లబ్ధిదారుల పర్యవేక్షణ

లబ్ధిదారుల ఎంపికను పరిశీలిస్తున్న తహసీల్దార్

నవాబ్‌పేట, జనవరి 17 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ప్రధాన పథకాలు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,ఆహార భద్రత (రేషన్ కార్డులు)ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు మండల స్థాయిలో నిర్వహించబడుతున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పకడ్బందీగా కొనసాగిస్తున్నారు. మండల పరిధిలోని దయపంతుల పల్లిలో లబ్ధిదారుల ఎంపిక పర్యవేక్షణలో భాగంగా మండల అధికారులు డిప్యూటీ తాసిల్దార్‌గాయత్రి, ఏపీఎం జీవరత్నంవివిధ మండల అధికారుల సమక్షంలో పర్యవేక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాహసిల్దార్ గాయత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల రబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహిస్తున్నామని అర్హులకు మాత్రమేపథకాలు అందేలా పర్యవేక్షణ జరుపుతున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ గాయత్రి ఏపీఎం జీవరత్నం,టిఏవిక్రమ్,పంచాయతీసెక్రెటరీ సాయికృష్ణ, గ్రామస్తులు కుమార్, శ్రీనివాసులు, ప్రజాప్రతినిధులు యువకులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే

మద్దూర్, జనవరి 17 ప్రభాతవార్త : మద్దూర్ పట్టణ కేంద్రంలో శుక్రవారం ఎంపీడీవో నరసింహారెడ్డి,ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించారు. రేషన్‌కార్డు, గురించిఆయన ప్రతి ఒక్కరిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

మద్దూర్, జనవరి 17 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా మద్దూరు పట్టణ కేంద్రంలో శుక్రవారం రోజు సీఎంఆర్ఎఫ్ చెక్కును ఖుషీద్ బేగం కు నారాయణపేట జిల్లా మైనారిటీ జనరల్ సెక్రెటరీ అబ్దుల్‌రహీం వారి ఇంటి దగ్గరికి వెళ్లి చెక్కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు

ఇంటింటి సర్వే చేస్తున్న అధికారులు

చిన్న చింతకుంట, జనవరి 17 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందిస్తామని తహసిల్దార్ ఎల్లన్న తెలిపారు. శుక్రవారం గూడూరు ,తిరుమలాపూర్ గ్రామంలో క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను అర్హులకు అందిస్తామని ఆయన తెలిపారు. ఆయా గ్రామాలలో వివిధ శాఖల అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి పరిశీలించారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నుంచి రియల్ ఎస్టేట్ భూములను తొలగించడం జరిగింది. ఆయా గ్రామాలలో రియల్ ఎస్టేట్ భూములను అధికారులు పరిశీలించారు. రియల్ ఎస్టేట్ భూములకు రైతు భరోసా రాదని , వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా అందుతుందన్నారు. కొత్తగా రేషన్ కార్డులు మంజూరైన వారింటికి వెళ్లి వారి ఆర్థిక పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని ఆయన తెలిపారు. ఎంపీడీవో, ఎంఈఓ వేరువేరుగా బృందాలుగా ఏర్పడి ఆయా గ్రామాలలో ప్రభుత్వ పథకాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తహసిల్దారు వెంట మండల పరిషత్ సూపర్ డెంట్ విజయ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ క్రాంతి కుమార్ గౌడ్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

కృష్ణ మండల నూతన తహసీల్దారుగా వెంకటేష్

కృష్ణ, జనవరి 17 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా, మక్

జర్నలిస్టుల సమస్యలపై పోరాడేది టియుడబ్ల్యూజే ఐజేయు సంఘం

-రాష్ట్ర కార్యదర్శి జి మధుగౌడ్

సభ్యత్వం డబ్బులు అందజేస్తున్న దృశ్యం

కల్వకుర్తి, జనవరి 17 ప్రభాతవార్త: జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడే ఎకైక సంఘం టీయూడబ్ల్యూజే ఐజేయు సంఘం అని రాష్ట్ర కార్యదర్శి జి.మధుగౌడ్ అన్నారు. పట్టణంలోని టిఎస్ యుటిఎఫ్ భవన్‌లో శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు జి.సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన కల్వకుర్తి డివిజన్ టియుడబ్ల్యూజే ఐజేయు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ హాజరై మాట్లాడుతూ నిబద్ధత, నిబంధనలు కలిగిన ట్రేడ్ యూనియన్ అంటే టియుడబ్ల్యూజే ఐజేయు సంఘం అన్నారు. నిరంతరం జర్నలిస్టుల హక్కుల సాధన,పరిరక్షణ లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. అనంతరం కల్వకుర్తి డివిజన్ పరిధిలోని సంఘం 74 మంది సభ్యత్వం తీసుకున్నారు. అట్టి సభ్యత్వం డబ్బులు జిల్లా అధ్యక్షుడు సంఘం సభ్యులు రాష్ట్ర కార్యదర్శికి అందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బచ్చు రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణయ్య, శ్యామ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు, డివిజన్ పరిధిలోని అన్ని మండలాల చెందిన సంఘం సభ్యత్వం పొందిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

వెల్దండ, జనవరి 17 ప్రభాతవార్త: వెల్దండ మండల పరిధిలోని బండోనిపల్లి గ్రామానికి చెందిన జానకమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో ప్రభుత్వం తరుపున రూ.16 వేల సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరైంది. శుక్రవారం బాధితురాలి కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ తరుపున మంజూరైన రూ.16వేల చెక్కును మాజీ సర్పంచ్ అంజయ్య, శ్రీనివాస్‌రెడ్డిలు అందించారు.కార్యక్రమంలో నాయకులు నిరంజన్, ప్రభాకర్, లింగం ముదిరాజ్, జంగిలి ఆనంద్, రవికుమార్‌తో పాటు తదితరులు ఉన్నారు.

న్యూ క్యాటగిరి విజేతలకు బహుమతులు ప్రదానం

వావిలాలలో కొనసాగిన న్యూ కేటగిరి ఎడ్లబండ లాగుడు పోటీలు

ఇటిక్యాల, జనవరి 17 ప్రభాతవార్త : మండల పరిధిలోని వావిలాల గ్రామంలో వెలసిన శ్రీ శివాంజనేయ స్వామి జాతర బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం నాడు న్యూ కేటగిరి ఎడ్లబండలాగుడు పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో 10 ఎడ్లబండ జతలు పాల్గొన్నాయి. ఇందులో ఐదుగురు ఎడ్లబండ యజమానులకు విజేతలను ఎంపిక చేయగా సుధాకర్‌రెడ్డి, కంచిపాడు చిన్నగుడ్డయ్య, రేమట సమానం వీరికి మొదటి బహుమతి రూ. 50 వేలు, మంగంపేట వీరాంజనేయులురెండవ బహుమతి రూ.40వేలు,శనగపల్లి చక్రవర్తిగౌడ్ మూడవ బహుమతులు రూ. 30వేలు పచ్చర్ల సతీష్ కుమార్ రెడ్డి నాలుగవ బహుమతి రూ.20 వేలు, భీంపురం వెంకట్‌రెడ్డి, మేడికొండ సద్దాం హుస్సేన్ సమానం ఐదవ బహుమతి రూ10 వేలను శ్రీ శివాంజనేయ స్వామి ఆలయకమిటీ ఆధ్వర్యంలో గ్రామపెద్దలువారికి బహుమతులను అందజేశారు.

ఆత్మరక్షణకు కరటే ఎంతో అవసరం

కరాటే విద్యార్థులతో మాట్లాడుతున్న షీటీం పోలీసులు

నారాయణపేట టౌన్, జనవరి 17 ప్రభాతవార్త: ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరమని షి టీం పోలీసులు అన్నారు. శుక్రవారం నారాయణపేట మినీ స్టేడియం గ్రౌండ్లో కరాటే నేర్చుకుంటున్న విద్యార్థులకు నారాయణపేట షీ టీం పోలీసులు ఆత్మరక్షణ గురించి, సైబర్ నేరాలు, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమతంగా ఉండాలి, శారీరక దారుఢ్యం, చదువుపై శ్రద్ధ, ఉన్నత ఉద్యోగాలు ఎలా సాధించాలి, క్రమశిక్షణ మొదలఘు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి కరాటేపై శ్రద్ధ వహించడం వల్ల శారీరక దారుఢ్యంతో పాటు మంచి క్రమశిక్షణ అలవడుతుందని, ఆపద సమయంలో అపరిచిత వ్యక్తుల నుండి ఎలా రక్షణ పొందావచ్చునో తెలిపారు. అలాగే చదువుపై శ్రద్ధ కనబరిచి బాగాచదువుకోవాలని చదువుతోపాటు కరాటే నేర్చుకోవడం వల్ల తమకు తాము రక్షించుకోవచ్చు అని తెలిపారు.శారీరకంగా దృఢంగా ఉన్నప్పుడు బాగా పని చేయగలుగుతామని తెలిపారు. అలాగే కష్టపడి బాగా చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానం పెరిగినందున సైబర్ నేరగాళ్లువిపరీతంగా పెరిగిపోయారని ప్రతిరోజు ఏదోచోట సైబర్ నేరం జరుగుతుందని అలాంటి నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, సైబర్ నేరగాలు చూపే ఉచితాలకు, అత్యాశలకు గురికారాదని తెలిపారు. ఒకవేళ సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

శ్రీతిమ్మప్ప స్వామి హుండీ ఆదాయం లెక్కింపు

మల్దకల్ జనవరి 17 ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం హుండీనిశుక్రవారం లెక్కించగా హుండీ ఆదాయం రూ.25, 62,300 లభించిందని దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు, ఈఓ సత్య చంద్రారెడ్డి తెలిపారు. గత ఏడాది రూ.24,07,139 కాగా ఏడాది అధికంగా రూ.1,55,171 ఆదాయం లభించినట్లు తెలిపారు. అలాగే చింతల ముని దేవాలయం హుండీ లెక్కించగా రూ.1,32,406 రాగా గత ఏడాది రూ.1,08,406 తో ఈసారి రూ.23,556 ఆదాయం లభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ పర్యవేక్షణలో జరగగా పలువురు భక్తులు పాల్గొనిలెక్కించారు. స్వామివారి లడ్డు ప్రసాదం క్యాలెండర్ వస్త్రము సేవకులకు ఇవ్వడం జరిగింది. ఎస్వీఎస్ స్వచ్ఛంద సంస్థ అభిలాష్ ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా స్వామి వారి హుండీ లెక్కింపు ఇతర సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ పలువురు మన్ననలు పొందిందని ప్రశంసించారు.

శ్రీతిమ్మప్ప స్వామి హుండీ ఆదాయం లెక్కింపు చేస్తున్న దృశ్యం

ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం కోసం స్థల పరిశీలన

- మహిళ సాధికారిత పెంపొందించే దిశగా ఇందిరా మహిళా శక్తి భవనాలు : నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
- మహిళల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న చొరవ అభినందనియం : ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 17 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ పట్టణంలోని వ్యవసాయమార్కెట్ యార్డులోని సర్వేనెంబర్ 368 భూమిలో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం చేపట్ట డానికి సంబంధించి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి తో కలిసి రెవిన్యూ,మున్సిపల్,పంచాయతీరాజ్, డిఆర్డిఏ అధికారులతో ప్రాథమిక స్థాయిలో పరిశీలన చేపట్టారు. శాసన మండలి సభ్యులు కూచకుళ్ల దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ మహిళల సాధికారత, ఆర్థిక స్వావలంబన, మరియు సామాజిక పురోగతి కోసం కీలకమైన చర్యఅని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళలకు శిక్షణ, ఉపాధి అవకాశాలు, మరియు సామాజిక చైతన్యం కల్పించే ఈ ప్రాజెక్టు, జిల్లాలో మహిళా సాధికారత దిశగా ఒక కొత్త దారిని చూపించనుందని ఆయనతెలిపారు.మహిళల అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక చొరవలను కొనియాడుతూ,ఈ సందర్భంగా అభినం దించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహిళాశక్తి భవన నిర్మాణం ద్వారా జిల్లాకు కేటాయించిన ఈ భవనాన్ని అత్యాధునిక సౌక ర్యాలతో నిర్మించి మహిళా స్వయం సహాయక సంఘాలకు అందించేందుకు సంబంధిత అధికారులుకావాల్సిన అనుమతులను వేగవంతంగా పూర్తిచేయాలని ఆయన సూచించారు. ఈ భవనాన్ని ఒక వేధికగా ఉపయోగించి,మహిళలు తమ సామర్థ్యాలను మరింత పెంచుకుంటూ వారి జీవితాలను మెరుగుపరుచుకునేలా చేసే అవకాశాలు ఏర్పడతాయన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత మహిళలు ఈ భవనంలో నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొని, వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి దోహదం చేస్తాయన్నారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళ సాధికారిత పెంపొందించే దిశగా ఇందిరా మహిళా శక్తి భవనాలు నిర్మిస్తున్నట్లు, నాగర్‌కర్నూల్ పట్టణంలో ఇందిరా మహిళా శక్తి భవన

ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం కోసం స్థల పరిశీలన చేస్తున్న దృశ్యం

నిర్మాణం కోసం స్థల పరిశీలన చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. మహిళలకు ప్రత్యేకంగా ఒకబలమైన వేధికగా, ఆర్థిక, సామాజిక, మరియు సాంస్కృతిక పరంగా వారి సాధికారతను పెంపొందించెందుకు ఉపయోగపడుతుందనిసూచించారు. స్వయం సహాయక మహిళా సంఘాలు మరియు ఇతర మహిళా శక్తి కార్యక్రమాలతో సంబంధం ఉన్నవారికి అనువైన వసతులను అందించడానికి, ఈ భవనం తలపెట్టడం జరిగిందని, భవనంలో మహిళలకు ఉపాధి అవకాశాలు, శిక్షణ, సామాజిక పరమైన ప్రోత్సాహం, ఇంకా వారి సామర్థ్యాలనుపెంచే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయిలో భూమి ఎంపిక కోసం సమగ్రంగా స్థల పరిశీలన చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ ప్రాజెక్టు పూర్తి కావడంతో, మహిళలు తమ సామర్థ్యాలను మరింత అభివృద్ధి చేసుకోగలుగుతారనిమరియు తమ జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవచ్చని వివరించారు, ప్రభ్నుత్వ ప్రణాళిక ద్వారా, మహిళలకు ఎక్కడైనా ఏమైనా అవరోధం లేకుండా వ్యాపారాలు ప్రారంభించడానికి, శిక్షణ అందించడానికి, వారి సామర్థ్యాలను ప్రదర్శించడానికి అనుకూల వాతావరణం ఉంటుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.

కల్వకుర్తి మున్సిపాలిటీని అభివృద్ధి చేసేందుకు కృషి

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- పురపాలకలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

కల్వకుర్తి, జనవరి 17ప్రభాతవార్త: కల్వకుర్తి మున్సిపాలిటిలో శుక్రవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు, కార్యక్రమాలను మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. కల్వకుర్తి పట్టణంలోని పలు కాలనీల్లో 2, 3,9,10, 11, 12, 13, 14,16,19, 21 లలో సిసి రోడ్డు పనులు, మురుగు కాల్వల పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటిని రాష్ట్రంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం మున్సిపాలిటి కార్యాలయంలో ముస్లిం పరమ పద వాహనమును ప్రారంభించారు. పట్టణంలోని ప్రజలకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండుటకు ముఖ్యమైన కూడలిలలో ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రారంభించారు. అదే

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

విధంగాఎస్డిఎఫ్‌నిధులతో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ చైర్మన్, కౌన్సిల్ మెంబర్స్, కో-ఆప్షన్ నెంబర్స్,మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా ఈదమ్మ మాందాత ఉత్సవాలు

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, జనవరి 17, ప్రభాతవార్త: కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర గ్రామంలో వెలిసిన ఈదమ్మ మాందాత ఉత్సవాలు గత 3 రోజుల నుంచి కన్నుల పండువగా వైభవంగా ఉత్సవాలు కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా దేవాలయాన్ని పచ్చతోరణాలు, విద్యుద్దీపాలతో దేవాలయాన్ని అలకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి ఠాకూర్ బాలాజీసింగ్‌లు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవమార్గంలో నడిచి దైవస్వరూపులుగా నిలువాలన్నారు. శాంతితోనే దేనినైనా జయించవచ్చునని, ప్రతి ఒక్కరు సన్మార్గంలో నడవాలని, దైవభక్తిని అలవర్చుకోవాలన్నారు. ఈదమ్మ మాందాత ఉత్సవాలకు గ్రామస్తులతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా బండిషిడే కార్యక్రమాన్ని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తిలకించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, నాయకులు సుదర్శన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, షాన్‌వాజ్‌ఖాన్, గోరటి శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

ఈదమ్మ మందాత ఉత్సవాల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

రెండవ రోజుకు చేరిన కోటకొండ గ్రామస్తుల ధర్నా

- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలి : సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ రాష్ట్రకార్యవర్గ సభ్యులు ఎం. కృష్ణారెడ్డి

నారాయణ పేట టౌన్, జనవరి 17 ప్రభాతవార్త: అన్ని అర్హతలు ఉన్న కోటకొండ గ్రామాన్ని మండలంగా కేంద్రంగా ఏర్పాటు చేసి కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన వాగ్దానాన్నినిలబెట్టుకోవాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్‌రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.కృష్ణారెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన ధర్నా శుక్రవారంతో రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నారాయణపేట నియోజకవర్గంలో గల నారాయణపేట మండలంలోనే పెద్ద గ్రామంకోటకొండ అన్నారు. కోటకొండ గ్రామం మండల కేంద్రానికి దూరంగా వుంటుంది. చుట్టు ప్రక్కల గల 1520 గ్రామాలకు కేంద్ర బిందువుగా ఉందన్నారు. గ్రామంలో చాలా కాలం క్రితం నుండి హైస్కూల్ వుంది. ఎస్‌బిఐ బ్యాంకు,ప్రాథమిక వైద్యశాల(పిహెచ్‌సి), ఆయుర్వేదిక్ వైద్యాలయం, పశువైద్యశాల, విద్యుత్ సబ్ స్టేషన్ టెలిఫోన్ ఎక్చేంజ్, పోస్టాఫీస్, సింగిల్ విండో (పిఎసిఎస్) కేంద్రం ఉందన్నారు. భిన్న రాజకీయ అభిప్రాయాలు కలిగిన రాజకీయ పార్టీలు,వాటి మధ్య ఘర్షణ, ఐక్యతతో ఎంతో చైతన్యవంతమైన గ్రామం అనిఒక మండలంగా ఏర్పాటుచేసేందుకు అన్ని అర్హతలు కలిగిన గ్రామం కోటకొండ అన్నారు. కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా చూడాలన్నదే చుట్టు పక్కల గ్రామస్తుల ఆకాంక్ష అన్నారు. కాంగ్రెస్ నాయకులు కుంభం శివకుమార్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ గెలిస్తే మండలంగా ఏర్పాటు చేయించే బాధ్యత తీసుకుంటానని చెప్పి వాగ్దానం చేశారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచింది. స్థానిక

ధర్నా చేస్తున్న కోటకొండ గ్రామస్తులు

ఎమ్మెల్యే పర్ణికరెడ్డి,కాంగ్రెస్ నాయకులు శివకుమార్ రెడ్డి సిపిఐ(ఎంఎల్)మాస్‌లైన్ పార్టీగా పదే పదే గుర్తు చేస్తూ వస్తున్నామన్నారు. మండలం ఏర్పాటు అవుతుందని చెప్తూ వస్తున్నారే తప్ప స్పష్టమైన హామీ లేదన్నారు. నారాయణ పేట నియోజకవర్గంలోని ఈ మూడు గ్రామాలు కోటకొండ ,గార్లపాడ్ ,కాన్‌కుర్తి పరిస్థితి ఏంటి ? సుదీర్ఘంగా పోరాటం చేసింది. తప్పక మండలాలు అవ్వాలని ఉద్దేశంతోనే వాటిని ఈ 11 మండలాల జాబితాలో చేర్చాలన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో బి.రాము, కె.కాశీనాథ్, సలీం, యాదగిరి, రాము, విజయలక్ష్మి,కాలేశ్వర్, రామకృష్ణ,వెంకటరాములు, నరసింహ, ఏ.నరసింహ, వెంకట రాములు, నారాయణ, అంజి, ప్రతాప్,సాయికుమార్, సౌజన్య, నాయకులు అంబదాస్, తాయప్ప, అబ్దుల్ రెహమాన్ సుభాష్ , నయీమ్ ,మాల దస్తప , కాశప్ప, తిరుమలేష్ తోపాటు చుట్టుపక్కల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు మానుకోవాలి

- సాగునీరు..నిధులు తేవడంలో అప్పటి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విఫలమయ్యారు
- నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితోనే సాధ్యం
- కల్వకుర్తి మార్కెట్ డైరెక్టర్ చేర్క రాజశేఖర్

వెల్దండ, జనవరి 17 ప్రభాతవార్త: నియోజకవర్గానికి సాగు నీరు, నిధులు తేవడంలో అప్పటి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పూర్తిగా అన్ని విభాగాల్లో విఫలమయ్యారని కల్వకుర్తి మార్కెట్ డైరెక్టర్ చేర్క రాజశేఖర్ అన్నారు వెల్దండ మండలం చెర్కూరు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శుక్రవారం మాజీ సర్పంచ్ రేవతితో కలిసి రాజశేఖర్ మాట్లాడుతూ డిండి-నార్లాపూర్ రిజర్వాయర్ ప్రాజెక్టుకు అప్పటి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ హయాంలోనే అనుమతులు వచ్చాయని,నేడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం ఏమాత్రం తగదని, ఇంతకు ముందు ఎమ్మెల్యేగా జైపాల్‌యాదవ్ నియోజకవర్గానికి సాగునీరు తేవడంలో విఫలమవడంతో పాటు భూములు కోల్పోయిన రైతులకు భూనష్ట పరిహారని అందించలేక పోయారన్నారు. చెర్కూరు గ్రామంలో కేఎల్ఐ కాలువ పనులకు చేయలేకపోయారు.ఎమ్మెల్యేగా కసిరెడ్డి నారాయణరెడ్డి గెలిచిన

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ డైరెక్టర్ చెర్క రాజశేఖర్

తర్వాత రైతులకు భూ నష్టపరిహారం అందించడం కేఎల్ఐ కాల్వ పనులు వేగవంతంగా పూర్తయ్యాయని, గ్రామాన్నికి రూ.2 కోట్లతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అభివృద్ధి చేశారని, చేస్తున్నారని, జైపాల్‌యాదవ్ ఎమ్మెల్యేగా ఓడిపోయిన తర్వాత రైతులపై ముసలి కన్నీరు కారుస్తున్నారని, నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితోనే సాధ్యమవుతుందనన్నారు సమావేశంలో నాయకులు చంద్రమోళి, సాయికిరణ్, బాలస్వామి, బాలయ్య, లక్ష్మయ్య, కృష్ణయ్య, చంద్రయ్య, బాలకృష్ణ, అన్వర్, నరసింహ, లక్ష్మయ్య, వెంకటయ్య,అశోక్,రామకృష్ణ,యాదయ్య, బాల్ నారాయణతోపాటు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 17 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తాలోని సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు నాగర్‌కర్నూల్ ఏడిఈ ఆపరేషన్స్ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 8:30 నుంచి 10గంటల 30నిమిషాల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్టు తెలిపారు. 220/132/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని తెలిపారు.నాగర్‌కర్నూల్ మండలంలోని గ్రామాలతో పాటు పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపి వేయడంజరుగుతుందన్నారు.అదేవిధంగా తెల్కపల్లి, తాడూర్, బిజినేపల్లి మండలాల పరిధిలోనిగ్రామాలలో విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ తెలిపారు. 33/11కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని నాగర్‌కర్నూల్ టౌన్, కుమ్మెర, కొల్లాపూర్ ఎక్స్ రోడ్, పులిజాల,మంతటి, పెద్దముద్దునూర్, బిజినపల్లి, నంది వడ్డేమాన్, తెల్కపల్లి, తాళ్లపల్లి, పెద్దూర్, గోలగుండం, తాడూర్, యంగంపల్లి,మేడిపూర్,ఐతోల్,నక్కలపల్లి, పెద్ద కారుపాముల గ్రామాలలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. ఈ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

సాంకేతిక సమస్యతో నిలిచిన స్లాట్ బుకింగ్స్

నవాబుపేట, జనవరి 17 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం (ధరణి) పోర్టల్‌ను భూభారతిగా మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ధరణి పోర్టల్ విధానాన్ని రద్దు చేస్తూ కొత్త వెబ్‌సైట్ రూపకల్పన చేయడానికి సాంకేతికత సమస్యలు ఉన్నందున కొత్త తరహా సాంకేతికతను ఎన్ఐసి అనుసంధానం చేసే క్రమంలో ఫలితంగా ధరణిలో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి.ధరణి పోర్టల్ ఏర్పడినప్పటి నుంచి రైతులు మీసేవ కేంద్రాలకు వెళ్లి స్లాట్ బుకింగ్ చేసుకుని తహసిల్దార్ కార్యాలయంలో వ్యవసాయ భూములు రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు.గత ఐదు ఆరు రోజులుగా వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్ కోసం మీసేవ కేంద్రాలకు వెళుతున్న రైతులు సాంకేతిక లోపంవల్ల పని పూర్తికాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. భూభారతి వెబ్‌సైట్ రూపకల్పనలో మార్పులు చేర్పులు చేపట్టడంతో ధరణిలో రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు స్లాట్ బుకింగ్ కావడం లేదు. దీనితో భూక్రయ విక్రయాలకు అంతరాయం కలుగుతుందని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

మల్దకల్ జిల్లా పరిషత్ హై స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మల్దకల్ జనవరి 17 ప్రభాతవార్త: మల్దకల్ గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ హైస్కూల్లో 1975/76 టెన్త్ బ్యాచ్ చదివినవారు ఈనెల 19న ఆదివారం గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్ జరుపుకొనుచున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 6 మంది పూర్వ అధ్యాపకులు, ఉన్నవారిలో 22 మంది స్టూడెంట్స్ అందరూ కలిసిపూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకుంటున్నట్లు, ఇందులో భాగంగా జిల్లా పరిషత్ హైస్కూల్ కు వారంతా కలిసి రూ.1,50,000 రూపాయలు సైన్స్ ల్యాబ్ గురించి ఇస్తున్నట్లు నిర్వాహకులు పటేల్ జనార్దన్ రెడ్డి, మనసాని నాగరాజు, కొంకతి సురేందర్ తెలియచేశారు.

వంద రోజుల ఉచిత శిక్షణ

గద్వాల జనవరి17 ప్రభాతవార్త: గద్వాల జిల్లాలోని టీజీ బీసీ స్టడీ సర్కిల్ నందు డిగ్రీ ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతీ, యువకులకు ఎస్.ఎస్.సి,ఆర్ ఆర్ బి, బ్యాంకింగ్ సేవలయందు వందరోజులు ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు టి . జి.బి.సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె.రాములు ఒక ప్రకటనలో తెలిపారు. కోచింగ్ కొరకు బీసీ విద్యార్థులకు 75 ఇతర విద్యార్థులకు 25 రిజర్వేషన్ ప్రకారం సీట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈనెల 20 నుంచి ఫిబ్రవరి 9వ తేదీ వరకు ఆన్లైన్ వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఫిబ్రవరి 15నుండి కోచింగ్‌తరగతులు ప్రారంభం చేయనున్నట్లు, కోచింగ్ అనంతరం స్టడీ మెటీరియల్ ఇవ్వనున్నట్లు తెలిపారు.వయోపరిమితి 39సంవత్సరాలు ఉండి, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతం వారికి 1.50 లక్షల లోపు పట్టణ ప్రాంత వాసులకు 2.00 లక్షల లోపు కలిగి ఉండాలని అన్నారు.ఇతర వివరములకు ఫోన్ నెంబర్: 08546293022, సెల్‌నెంబర్: 9985434941 కి సంప్రదించాలని ఈఅవకాశాన్ని అర్హతగల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

చలో నల్గొండ ఇస్తమాకు వెళ్లిన ముస్లిం సోదరులు

గద్వాల జనవరి 17 ప్రభాతవార్త : ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల యొక్క దీని ఉముమి ఇస్తమా జనవరి 17, 18,19 మూడు రోజుల పాటు నల్గొండలో జరిగే ఇస్తమాకు గద్వాల నుండి పెద్ద ఎత్తున ముస్లిం

అత్యవసర వసతులు కల్పించాలి

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

ప్రభుత్వ ఆసుపత్రులపై మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష

హాజరైన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యేలు

మహబూబ్‌నగర్ జనరల్ దవాఖానకు నిధులు కేటాయించండి

మంత్రిని కోరిన ఎమ్మెల్యే యెన్నం

సమీక్షలో పాల్గొన్న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యేలు

మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 17 ప్రభాతవార్త: ప్రభుత్వ ఆసుపత్రులపై హైదరాబాద్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యేలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నెలకొన్న పలు సమస్యలను మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మంత్రి దృష్టికి తీసుకువెళ్ళారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసరమైన మౌలిక వసతుల కల్పన చేయాలని ఆయన మంత్రికి విన్నవించారు. గత ఆదివారం శ్రమదానం కార్యక్రమం సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన ఆసుపత్రిని సందర్శించడం జరిగిందని, నిధుల కొరతతో అక్కడ అన్ని రకాల మౌలిక వసతుల కల్పన చేయలేకపోవడం జరుగుతుందని, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని, శానిటేషన్, డ్రైనేజీ, వ్యవస్థ నిర్వీర్యం అయ్యిందని, గత కొన్ని సంవత్సరాలుగా అలాగేఉన్నాయని, మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రికి నిధులు కేటాయించాలని ఆయన మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు జియంఆర్,వాకిటి శ్రీహరి, రాజేష్‌రెడ్డి, ఈర్లపల్లిశంకర్, అనిరుధ్‌రెడ్డి,బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

శ్రీవారి సముద్రంలో స్పీడ్ బోట్ల ప్రారంభం

స్పీడ్ బోట్లను ప్రారంభిస్తున్న పర్యాటకశాఖ అధికారి నరసింహ

కొల్లాపూర్, జనవరి 17 ప్రభాతవార్త: రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు జిల్లా పర్యటక శాఖ అధికారి నరసింహ స్పీడ్ బోట్లను నేడు అధికారికంగా ప్రారంభించారు. గ్రామ మాజీ సర్పంచ్లు ఇమ్మిడి శెట్టి వెంకటస్వామి, ఎల్లపోగు వెంకటస్వామి పాల్గొన్నారు. అనంతరం అధికార నరసింహ మాట్లాడుతూ మంత్రి జూపల్లి కృషితో పర్యాటక రంగాన్ని మరింతగా అభివృద్ధి చేసి శ్రీవారి సముద్రంలో స్పీడ్ బోట్లలో తిరిగేందుకు పర్యాటకులను మరింతగా ఆకర్షించేలా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటాం అని ఆయన తెలిపారు.

అర్హులకే సంక్షేమ ఫలాలు అందించాలి

ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

మక్తల్, జనవరి 17 ప్రభాతవార్త : జిల్లాలోని అన్ని మండలాల్లోనూ అర్హులకే సంక్షేమ పథకాల ఫలాలు అందించాలని, దీనికి గాను సర్వేను పారదర్శకంగా చేపట్టాలని నారాయణపేట అడిషనల్ కలెక్టర్ బెన్ శాలం అన్నారు. సంక్షేమ పథకాల అమలు కోసం మక్తల్ మండలంలోని దాసరి దొడ్డిలో చేపట్టిన ఇంటింటి సర్వేను శుక్రవారంఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పాటు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల జారీ వంటినాలుగు పథకాలను ఈనెల 26నుంచి అమల్లోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. దీనికిగాను దరఖాస్తు చేసుకున్న అర్హులు గల ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వారి స్థితిగతులను తెలుసుకొని తుది జాబితాను రూపొందిస్తామన్నారు. కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ డిటి గురు రాజారావు, మక్తల్ తాసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి : జిల్లా కలెక్టర్

వనపర్తి టౌన్ జనవరి 17 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ళు లేని నిరుపేదలకు ఇళ్ళు నిర్మించుకునేందుకు రూ 5.00 లక్షల ఆర్థిక సహాయం అందించే ఇందిరమ్మ పథకంలో ఏ ఒక్క అర్హత లేని వారికి కాకుండా అర్హత ఉన్న లబ్ధిదారులను మాత్రమే ఎంపిక చేసేందుకు ఈ గ్రామ కమిటీలు, మున్సిపల్ వార్డు కమిటీకి కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడోక ప్రకటనలో తెలిపారు. గ్రామ కమిటీలో చైర్మన్ గా గ్రామ సర్పంచ్ లేదా స్పెషల్ ఆఫీసర్ వ్యవహరిస్తారని, ఇద్దరు మహిళా సంఘాల సభ్యులు, ముగ్గురు గ్రామ ప్రజలు అందులో ఒకరు బి.సి. మరో వ్యక్తి ఎస్సి లేదా ఎస్టి నుండి సభ్యులుగా ఉంటారు. పంచాయతీ సెక్రటరీ కన్వీనర్ గా ఉంటారు. మున్సిపల్ వార్డుల్లో అయితే కౌన్సిలర్ లేదా స్పెషల్ ఆడిసర్ చైర్మన్ గా ఉండి ఇద్దరు మహిళా సంఘాల సభ్యులు, ముగ్గురు వార్డు ప్రజలు అందులో ఒకరు బి.సి. ఇంకొకరు ఎస్సి లేదా ఎస్టి కేటగిరి నుండి సభ్యులు గా ఉంటారు. వార్డు ఆఫీసర్ కన్వీనర్ గా ఉండే ఈ కమిటీలను అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డుల నుండిఎంపీడీఓలు, మున్సిపల్‌కమిషనర్ల నుండి జాబితా తెప్పించుకొని జిల్లా ఇన్చార్జిమంత్రి ఆమోదంతో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డులకు కమిటీలను నియమిస్తూ ఉత్తర్వులుజారీ చేసినట్లు తెలిపారు.గ్రామ కమిటీలు అర్హులైన లబ్ధిదారులతో జాబితాను తీర్మానం చేసి ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లకు పంపించాల్సి ఉంటుంది. ఈ కమిటీలు జనవరి 21 నుండి 24 వరకు అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారుల తుది జాబితా రూపొందిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

సిపిఎం మహాసభలను జయప్రదం చేయండి

చిన్నంబావి, జనవరి 17 ప్రభాతవార్త : రాష్ట్రంలో నిర్వహించే సిపిఎం నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.ఆంజనేయులు పిలుపునిచ్చారు. శుక్రవారం చిన్నంబావి మండల సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి జిల్లాలో నిర్వహించే మహాసభలను జయప్రదం చేయాలని వాల్ పోస్టర్లు విడుదల చేశారు. వారు మాట్లాడుతూ 25వ తేదీ నాడు గొప్ప బహిరంగ సభ జరుగుతుందని, ఈ బహిరంగ సభకు సిపిఎం పోలీట్ బ్యూరో సభ్యులు బృందాకరత్, బివిరాఘవులు హాజరవుతున్నారన్నారు. తదనంతరము జరిగే ప్రతినిధుల మహాసభలో రాష్ట్రంలో పాలక కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు అమలు చెయ్యాలని, భూమిలేని పేదలకు భూ పంపిణీ చేయాలని, వ్యవసాయ కూలీలకు సమగ్రమైన కూలి చట్టం తీసుకొచ్చి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచుతూ జీవోలను రెగ్యులర్‌గా విడుదల చేయాలని, కార్మికులు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలని, జాబ్ క్యాలెండర్ ప్రకారంగా పెరుగుతున్న నిరుద్యోగులకు అనుగుణంగానే ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలని తదితర డిమాండ్లతో ఈ యొక్క మహాసభలనునిర్వహించడం జరుగుతున్నాయని అన్నారు. 25నాడు జరిగే బహిరంగ సభకు రైతులు, కార్మికులు నిరుద్యోగులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని పోస్టర్ విడుదల చేస్తూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం. ఆంజనేయులు, ఎం. ఆది సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, చిన్నంబావి మండల సిపిఎం కార్యదర్శి ఎం వెంకటేష్, చిన్నంబావి గ్రామ సిపిఎంశాఖ కార్యదర్శి ఎం.వెంకటస్వామి, వెంకటయ్య ,బాలమ్మ తిరుపతయ్య, బొజ్జన్న, గోపాల్, శ్రీనివాసులు, కృష్ణవేణి పాల్గొన్నారు.

ఓటమి గెలుపునకు నాంది పలుకుతుంది

బిజినపల్లి, జనవరి 17 ప్రభాతవార్త: ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఆడి, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని మత్స్యకార సంఘం జిల్లా ఉపాధ్యక్షకులు తుమ్మల అల్లోజీ అన్నారు. తుమ్మల బాలమ్మ జ్ఞపకార్థం సంక్రాతి పండుగ సందర్భంగా మండల కేంద్రంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ టోర్నమెంట్ లో 20 జట్లు పాల్గొనగా లట్టుపల్లి మొదటి విజేతగా,రెండో విజేతగా కెఎంఎస్ బిజినపల్లి నిలిచింది. టోర్నమెంట్ లో మొదటి బహుమతి పదివేలు, రెండవ బహుమతి ఐదు వేలు నగలు అందించి అభినందించారు. ఈ టోర్నమెంట్లో అత్యంత ప్రతిభ కనబరిచిన బిజినపల్లి ఆటగాడు బత్తుల ఆంజనేయులు, బెస్ట్ బౌలర్‌గా బెస్ట్ ఆల్ రౌండర్‌గా నిలిచారు. ఈ టోర్నమెంట్ లో అత్యధిక పరుగులు సాధించిన లట్టుపల్లి క్రీడాకారుడు సుశాంత్ బెస్ట్ బాట్ మాన్ గా నిలిచాడు.

పథకాల అమలులో అధికారుల నిర్లక్ష్యం వీడాలి

- లబ్ధిదారుల ఎంపికలో తప్పు జరిగితే సర్వీస్ రిమూవ్
- పైరవీలు.. లంచాలు తీసుకుంటే కఠిన చర్యలు
- గత ప్రభుత్వ అప్పుల వల్లే పథకాల అమలు ఆలస్యం
- ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్, జనవరి17 ప్రభాతవార్త: కొల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పెంట్లవెల్లి, చిన్నంబావి మండలాల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటించారు. వందలాది మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి జూపల్లి కృష్ణారావు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలులో అధికారుల నిర్లక్ష్యం వహించవద్దని,రైతు భరోసా పథకం లబ్ధిదారుల ఎంపికలో క్షుణ్ణంగా పరిశీలించాలని, వెంచర్లను, గ్రామ కంఠం, కాలువలను, గుట్టలకు వ్యవసాయ యోగ్యం కానీ భూములకు రైతుభరోసా వర్తించవద్దని, ఈ సర్వేను వ్యవసాయ, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించాలని సూచించారు. ఈనెల 26 నుండి పలు పథకాలను అమలులోకి తీసుకురాబోతున్నామని లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకతను పాటించాలని, ఎలాంటి అవకతవకలు జరిగినా! అధికారులను సస్పెండ్ సర్వీస్ నుంచి రిమూవ్ చేస్తామని హెచ్చరించారు. అనంతరం కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు. కల్యాణలక్ష్మి పథకం కోసం అధికారులు లేదా పై రవీకార్లు లంచాలు తీసుకుంటే, కఠిన చర్యలు తీసుకుంటామని, తక్షణమే ఎవరైనా డబ్బులు తీసుకున్నట్లయితే వారిపైన స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,స్థానిక తాసిల్దార్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు. చిన్నంబావి మండలంలో మండల తహసిల్దార్ ఇక్బాల్, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, నాయకులు కళ్యాణ్ రావు, రామచంద్రారెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు డి.నరసింహారెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శ్రీలతరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రశేఖర్‌యాదవ్,విద్యాసాగర్‌రావు, బీచ్‌పల్లి యాదవ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన కళ్యాణ లక్ష్మిలబ్ధిదారులు, కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చిన్నంబాయిలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి జూపల్లి

25న పాలెం కళాశాలలో జాతీయ స్థాయి వర్క్ షాప్

బ్రోచర్‌ను విడుదల చేసిన ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి

బ్రోచర్‌ను విడుదల చేసిన ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్‌రెడ్డి

బిజినేపల్లి, జనవరి 17 ప్రభాతవార్త: పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ (అటానమస్) కళాశాలలో ఈ నెల 25 న నిర్వహించనున్న జాతీయ స్థాయి వర్క్ షాప్ నిర్వహించనున్నట్లు వర్క్ షాప్ చైర్మన్, కన్వీనర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాములు తెలిపారు.వర్క్ షాప్ బ్రోచర్ ను ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో విడుదల చేసినట్లు ప్రిన్సిపల్ వివరించారు. ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో జరుగుతున్న కార్యక్రమాలు, కళాశాల అభివృద్ధి పై చర్చించారు. కళాశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. అనంతరం కళాశాలలో అధ్యాపక బృందం తో కలిసి బ్రోచర్ ను విడుదల చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. పి.రాములు మాటాడుతూ గణిత శాస్త్రం పాత్ర ఆవిష్కరణలు పై జాతీయస్థాయిలో వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వర్క్ షాప్ కు వివిధ కళాశాలలు విశ్వవిద్యాలయాల నుండి అధ్యాపక సభ్యులు, పరిశోధనా స్కాలర్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలలో పనిచేస్తున్న నిపుణులు హాజరవుతున్నారని,ఈ వర్క్ షాప్ లో ప్రముఖ వక్తలచే నిపుణుల ఉపన్యాసాలు, ఇంటరాక్టివ్ సెషన్‌లు, చర్చలు, ఆచరణాత్మక సమస్య పరిష్కార కార్యకలాపాలు జరుగుతాయని తెలిపారు.వివిధ యూనివర్సిటీ లో పరిధిలోని కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇంజనీరింగ్, జీవశాస్త్రం, ఆర్థిక శాస్త్రం పర్యావరణ శాస్త్రం వంటి విభిన్న రంగాలలో వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడంలో గణిత నమూనా తయారీ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ వర్క్‌షాప్ విద్యావేత్తలు, పరిశోధకులు విద్యార్థులను ఒకచోట చేర్చి గణిత నమూనా తయారీ దానిఅనువర్తనాలలో ఆవిష్కరణలను అన్వేషించడం లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు.ఈ వర్క్ షాప్‌లో పాల్గొనేవారు నిపుణులతో సన్నిహితంగా ఉండటానికి సైన్స్ , టెక్నాలజీలో పురోగతికి గణిత నమూనాలు ఎలా దోహదపడతాయో వారి అవగాహనను పెంచుకునే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. గణిత నమూనా తయారీ యొక్క ప్రాథమికాలను అర్థం చేసుకోవడానికి. గణితనమూనా తయారీలో వినూత్న విధానాలను అన్వేషించడానికి. వివిధ విభాగాలలో గణిత నమూనా తయారీ యొక్క అనువర్తనాలను చర్చించడానికి వర్క్ షాప్ లో పాల్గొనేవారిలో జ్ఞానాన్ని పంచుకోవడానికి ఒకవేదిక అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పద్మజ, లైబ్రేరియన్ డాక్టర్ వర్కాల శ్రీనివాసులు, అధ్యాపకులు డా. నాగరాజు, డా. సుష్మ, శివ, డా. రాధాకుమారి, డా.స్వప్న, డా. నాగలింగం, వెంకటేష్, రవికుమార్, మహేశ్వర్ జి. మనోజ్, ప్రకాష్ బాబు, ప్రవళిత, అధ్యాపకేతర బృందం అక్బర్, కురుమయ్య, బాలస్వామి, నగేష్ పాల్గొన్నారు.

వనపర్తి క్రికెట్ లీగ్ విజేతగా మధు లెవన్

విజేతలకు బహుమతులు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ పి మహేష్

వనపర్తి ప్రతినిధి జనవరి 17 ప్రభాతవార్త: సంక్రాంతి పండగ సందర్భంగా నిర్వహించిన వనపర్తి ప్రీమియర్ లీగ్ సీజన్ 3 విజేతగా మధు 11 టీం నిలిచింది.వనపర్తి జిల్లా కేంద్రంలో సంక్రాంతి క్రీడోత్సవాలలో భాగంగా గోనూరు యాదగిరి స్మారకార్థం నిర్వహించిన వనపర్తి క్రికెట్ లీగ్ 3 క్రికెట్ పోటీలు ఆరు రోజులపాటు ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన ఈ క్రిడ పోటిలలో మొత్తం 8 టీమ్స్ పాల్గొనగా షా లెవన్, మధు లెవన్ జట్లు ఫైనల్‌కు చేరాయి. శుక్రవారం జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్లో షా లెవెన్ టీం పై 24 పరుగులతో మధు లెవెన్ జట్టు విజయం సాధించింది. విజేతగా నిలిచిన మధు లెవెన్ టీం బత్తిని మధు కు రూ.60 వేల నగదుతో పాటు షీల్డ్, రన్నరప్‌గా నిలిచిన షా లెవెన్ టీం శంకర్ రెడ్డి కి రూ.30 వేలు, షీల్డ్ లను వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి సూచనలతో మున్సిపల్ ఛైర్మెన్ పుట్టపాకల మహేష్ క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఉత్తమ క్రీడాకారుడిగా శంకర్‌రెడ్డికి షీల్డ్ ఇవ్వగా, ఉత్తమ ఫీల్డింగ్ క్రీడాకారుడు వాకిటి రమేష్ కు 2వేల నగదును గణపతి ప్యాషన్స్ విజయ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు బెక్కరి రాము, ఉందేకోటి శివ, జే సాయి, షేక్‌షావలి, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, గోనూరు రాజు, ముక్తార్ బాబా, రాఘవ, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మ పరిరక్షణకు కృషి చేయాలి

■ జాతీయ ప్రచారక్ పెట్రియాటి చీఫ్ శివకరణ్ సింగ్

వనపర్తి క్రైమ్ జనవరి17 ప్రభాతవార్త: నాతన ధర్మం,సంస్కృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జాతీయ ప్రచారక్ పేట్రియాటిక్ శివకరణ్ సింగ్ అన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఫతేపూర్ జిల్లా ఖరోలి నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసి తిరిగి ఖరోలి యాత్ర సందర్భంగా శుక్రవారం ఆయన జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. పట్టణానికి చేరుకున్న సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు నారాయణ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నాయకులు కావలి శీను, బీజాపూర్ తిరుపాజీ, విశ్వహిందూ పరిషత్ వాకిటి హర్షవర్ధన్ ఆధ్వర్యంలో స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జాతీయ ప్రచారక్ పేట్రియాటి శివకరణ్ సింగ్ మాట్లాడుతూ భరతమాతను పరమవైభవ స్థితిలోనిలుపుటకు సమాజాన్ని సన్నద్ధం చేయాల్సిన అవసరం ఉందన్నారు.అందుకు తన పాదయాత్ర ఒక భూమిక కావాలన్నదే తన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని యువశక్తి భారతదేశ సొంతమన్నారు.వారిశక్తియుక్తులు దేశహితానికి ఉపయోగపడాలని ఆకాంక్షించారు.ఈ దేశాన్ని సుసంపన్నమైన, బలీయమైన, పటిష్టమైన స్థితిలో నిలపటానికి సమాజాన్ని జాగృతం చేయటమే తమ పాదయాత్ర లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

శివకరణ్ సింగ్‌ను సన్మానిస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్, విహెచ్‌పి నాయకులు

దామరగిద్ద తహసీల్దార్‌గా దయాకర్‌రెడ్డి

నారాయణపేట టౌన్, జనవరి17 ప్రభాతవార్త : దామరగిద్ద మండల తహసిల్దారుగా శుక్రవారం దయాకర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. దామరగిద్దలో పనిచేస్తున్న జయరాములు కొత్తపల్లి మండల తహసిల్దార్ బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తాసిల్దారును పలువురు శాలువాతో సన్మానించారు.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

నారాయణపేట టౌన్, జనవరి17 ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం 6గ్యారంటీల అమలులో విఫలమైందని దామరగిద్ద బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు సంజీవ్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఓ ప్రకటనలో మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ చేయడంలో విఫలమైందని ఇంకా చాలా మంది రైతులుబ్యాంకుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. మహిళలకునెలకు రూ.2500 భూమి లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందన్నారు, ప్రజలకుఇచ్చిన మాటప్రకారం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతుల పక్షాన ఉండి పథకాలుఅమలు అయ్యేవరకు పోరాటం చేస్తామన్నారు.

కమిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి

పెబ్బేరు జనవరి 17 ప్రభాతవార్త: పెబ్బేర్ మున్సిపల్ పరిధిలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం స్థలం, కమిటీ హాల్ నిర్మాణంకోసం శుక్రవారం రోజు మున్సిపల్ కమిషనర్ గణేష్ బాబుకు నిధులు మంజూరు చేయాలని పెబ్బేరు నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయగలరని వినతి పత్రంఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవసంఘం మండల అధ్యక్షులు నారాయణ దాసు బాలకృష్ణ, గౌరవ అధ్యక్షులు సదుర్ల శంకర్, ప్రధాన కార్యదర్శి సదుర్ల సురేష్ నారాయణదాసు చంద్రశేఖర్,సదుర్ల శాంతన్న,ఆరేపల్లి రాజేష్, దొడ్ల వరదరాజు, నారాయణదాసు ఆంజనేయులు, అజ్జకొల్లు కృష్ణ, నారాయణదాసు రవి, ఏముగడ్డ పరమేష్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి తహసీల్దార్‌గా జయరాములు

మద్దూర్, జనవరి17 ప్రభాతవార్త: కొత్తపల్లి మండల నూతన తహసిల్దార్‌గా జయరాములు శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. దామరగిద్ద మండలం నుంచి కొత్తపల్లికి బదిలీపై వచ్చినట్లు ఆయన వివరించారు. మండలంలో ఎటువంటి సమస్య ఉన్న ఆయన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

నూతన వధువరులను ఆశీర్వదించిన నాయకులు

గద్వాల జనవరి 17 ప్రభాతవార్త: శుక్రవారం నిఖా వేడుకకు హాజరై, నూతన వధూవరులను జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు హన్మంత్ నాయుడు, గద్వాల మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ లు ఆశీర్వధించారు.అలంపూర్ పట్టణంలోన పంచాయతీ రాజ్ ఇంజనీర్‌బషీర్ కుమారుడు సయ్యద్ బాగెర్ దమాష్కి వెడ్స్ లెబాజర్నైన్ ల నిఖా వేడుకకు హాజరై, నూతన వధూవరులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.

అర్హులైన నిరుపేదలందరికి ప్రభుత్వ పథకాలు అందజేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

దూరంలో ఐదు గంటలకు పైగా ఖాళీ స్థలం కబ్జా చేశారని పార్కు స్థలం వదిలిపెట్టి పక్కన ఉన్న ఖాళీ స్థలంలో గ్రామపంచాయతీ భవనం నిర్మించాలని ఎమ్మెల్యేకు గ్రామస్తులు వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖాళీ స్థలం ఎక్కడ ఉన్న అక్కడ గుర్తించి జిపి భవనం నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తామని గ్రామస్తులకు మాటిచ్చారు. ఈ విషయమై స్థానిక ఎమ్మార్వో ఎంపీడీఓకు ఆదేశాలు జారీ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన గుంటి రాములు, సత్తిరెడ్డి, కృష్ణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి బుచ్చిరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, యాదిరెడ్డి, గుంటి శ్రీను.తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పకడ్బందీగా జరగాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించి మండలంలో ఉన్న జాబ్ కార్డుల ఆధారంగా కుటుంబ ఆర్థిక స్థితిగతులు, వారి పేరు పై ఏమైనా భూమి ఉన్నదా అనే వివరాలు పకడ్బందీగా పరిశీలించాలని సూచించారు. ఉపాధి హామీ కూలీల జాబితా ఆధారంగా వారి ఆధార్ వివరాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలు సరిగా ఉన్నాయా లేవా చెక్ చేయాలన్నారు. ఇల్లు లేని నిరుపేదలకే లబ్ధి చేకూర్చడమే ఈ పథకం లక్ష్యమని సర్వే ఆధారంగా నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని చెప్పారు. ప్రత్యేక అధికారులు జడ్పీ డిప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్, బీసీ సంక్షేమ అధికారి బీరం సుబ్బారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్, డిపిఓ సురేష్, తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లు, వ్యవసాయ అధికారులు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయేతర భూములను ఏఈవోలు గుర్తించాలి

ఇటిక్యాల, జనవరి17 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి రైతులకు రైతు భరోసా పథకం కింద ఎకరాకు రూ.6వేల చొప్పున పంపిణీ చేసేందుకు సిద్ధమవుతుండగా రైతులు వ్యవసాయం పండించే పొలాలను గుర్తించాలని మండల వ్యవసాయ అధికారిని. గ్రామాల ఏఈఓ లను తాహసిల్దార్ నరేందర్ ఆదేశించారు. శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ నరేందర్, రెవెన్యూ సిబ్బంది, మండల వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో వ్యవసాయేతర భూములను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి నివేదికను అందజేయాలని సూచించారు.ప్రభుత్వ ఆదేశాల మేర